ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వరి ఉత్పత్తి గత ఏడాది 150 మిలియన్ టన్నులు దాటడంతో మన దేశం చైనాని అధిగమించిందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
2. భారత కోస్ట్ గార్డ్ దేశీయంగా రూపొందించిన తొలి కాలుష్య నియంత్రణ నౌక సముద్ర ప్రతాప్ ను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ రోజు జల ప్రవేశం చేయిస్తున్నారు.
3. విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఫ్రాన్స్, లక్సెంబర్గ్ దేశాలలో ఈరోజు నుంచి పర్యటిస్తారు.
4. ఉత్తర భారత దేశమంతా దట్టమైన పొగ మంచు కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైనది.

---------------------

**SHIVRAJ-CROP SEED**

2025లో భారత్‌లో బియ్యం ఉత్పత్తి 150 మిలియన్ టన్నులను మించిందని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను నిన్న ప్రారంభిస్తూ, బియ్యం ఉత్పత్తిలో భారత్ చైనాను అధిగమించిందని ఆయన అన్నారు. ప్రపంచానికి బియ్యం ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా భారత్ అవతరించిందని కూడా ఆయన పేర్కొన్నారు.

**BYTE-SHIVRAJ SINGH CHOUHAN**

నిన్న ఆవిష్కరించిన 184 కొత్త రకాలలో 122 ధాన్యాలు, 6 పప్పుధాన్యాలు, 13 నూనెగింజలు, 11 పశు గ్రాసం పంటలు, 6 చెరకు, 24 పత్తి పంటలు, జ్యూట్ పొగాకు ఒక్కోటి చొప్పున ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివరాజ్ సింగ్ చౌహాన్, అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాల అభివృద్ధిలో దేశం గొప్ప విజయాన్ని సాధించిందని చెప్పారు. ఈ కొత్త రకాలు రైతుల వరకు త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. మెరుగైన నాణ్యత గల ఉత్పత్తిని అందించడం ద్వారా రైతులకు లాభం చేకూరుస్తాయని మంత్రి తెలిపారు.

**NSD**

------------------------

**REV. SAMUDRA PRATAP**

భారత తీర రక్షక దళం కోస్ట్ గార్డుకు చెందిన తొలి స్వదేశీ కాలుష్య నియంత్రణ నౌక 'సముద్ర ప్రతాప్' ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు గోవాలో జలప్రవేశం చేయించనున్నారు. 114.5 మీటర్ల పొడవు గల ఈ నౌకలో 60 శాతం కంటే ఎక్కువగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన విడి భాగాలు ఉపయోగించారు. 4,200 టన్నుల బరువున్న ఈ నౌక గంటకు 22 నాట్స్‌కు మించిన వేగంతో ప్రయాణించగలదు. 6,000 నాటికల్ మైళ్ల ప్రయాణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ నౌక సముద్ర కాలుష్య నియంత్రణ నిబంధనల అమలు, సముద్ర చట్ట అమలు, పరిశోధన, రక్షణ కార్యకలాపాలు, అలాగే భారతదేశ ప్రత్యేక ఆర్థిక మండలం (EEZ) రక్షణలో కీలక పాత్ర పోషించనుంది.. గత డిసెంబర్‌లో గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (GSL) వద్ద తీర రక్షక దళానికి అధికారికంగా అప్పగించారు. తీర ప్రాంత రక్షక దళం సముద్ర భద్రతపై అప్రమత్తత పెంచిన నేపథ్యంలో ఈ జల ప్రవేశం జరుగుతోంది. 'సముద్ర ప్రతాప్'ను జల ప్రవేశం చేయించి సేవలోకి తీసుకురావడంతో, భారత తీర రక్షక దళం తన ఆపరేషన్ సిద్ధతను మరింత బలోపేతం చేస్తోందని భావిస్తున్నారు.

**NSD**

------------------------

**NEW TN- HM AMIT SHAH VISIT**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపి భారీ విజయం సాధించేలా కృషి చేయాలని సీనియర్ బీజేపీ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి, పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించిందని, అదే ఘనత తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో కూడా పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పుదుకోట్టైలో నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన అమిత్ షా, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కుటుంబ పాలనకు ప్రతీకగా మారిందని, అవినీతితో ముడిపడినదని విమర్శించారు. అలాంటి పాలనను రాష్ట్ర ప్రజలు పూర్తిగా తిరస్కరించాలని ఆయన అన్నారు. తమిళనాడులో ఏఐఏడీఎంకే కూటమితో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన సమయం వచ్చిందని బీజేపీ నేత తెలిపారు.

**S/B – AMIT SHAH**

నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు కేటాయింపులను నిరంతరం పెంచుతోందని, గత పదేళ్లలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గణాంకాలను ఆయన వివరించారు. ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ తమిళనాడుకు, ప్రాచీన తమిళ భాష, సంస్కృతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, ఉపరాష్ట్రపతి పదవికి సి.పి. రాధాకృష్ణన్‌ను నామినేట్ చేయడం ఉదాహరణలని ఆయన తెలిపారు.

**NSD**

-------------------------

**JAISHANKAR - LUXEMBOURG**

విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఫ్రాన్స్ లక్సెంబర్గ్‌లకు అధికారిక పర్యటనకు నిన్న రాత్రి బయలుదేరి వెళ్లారు. పారిస్‌లో ఆయన ఫ్రాన్స్ నాయకత్వాన్ని కలుసుకుని, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. డా. జైశంకర్ ఫ్రెంచ్ రాయబారుల 31వ సదస్సులో గౌరవ అతిథిగా ప్రసంగించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలోతెలిపింది. అలాగే ఆయన లక్సెంబర్గ్‌ను కూడా సందర్శించనున్నారు. అక్కడ లక్సెంబర్గ్ ఉప  ప్రధానమంత్రి  విదేశాంగ మంత్రి హావియర్ బెట్టెల్‌తో పాటు దేశంలోని ఉన్నత నాయకత్వంతో  చర్చలు జరపనున్నారు.

**NSD**

-------------------------

**IMD-WEATHER:**

ఢిల్లీ, హర్యానా, చండీఘడ్, ఒడిశా, పంజాబ్, తూర్పు ఉతత్రప్రదేశ్, మధ్యప్రదేశ్ లలో రానున్న రెండు రోజుల్లో దట్టమైన పొగ మంచు అలుముకుంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్,రాజస్తాన్,పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలలో రేపు పొగ మంచు నెలకొంటుంది. పశ్చిమ మధ్య ప్రాంతంలో రేపు తీవ్రమైన  చలి నెలకొంటుంది. ఇదిలా ఉండగా, దేశ రాజధాని ప్రాంతంలో నిన్న రాత్రి 8 గంటలకు వాయు నాణ్యత సూచీ 310 గా వెరీ పూర్ శ్రేణిలో నమోదైంది.  ఇదిలా ఉండగా, జార్ఖండ్ లో తీవ్రమైన చలి ఉండడంతో రాంచీ, జషెడ్ పూర్ లో పాఠశాలలను రేపటి వరకు మూసివేశారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కిండర్ గార్టెన్ నుంచి పన్నెండవ తరగతి వరకు స్కూల్స్ మూసివేయాలని నిర్ణయించారు.

**NSD**

-------------------------

**REV. EVE JITENDRA-RDI**

డీప్-టెక్ స్టార్టప్‌లు డీఎస్ఐఆర్ కింద గుర్తింపు పొందేందుకు ఉండే మూడు సంవత్సరాల కార్యకాలం నిబంధనను ప్రభుత్వం తొలగించింది. న్యూఢిల్లీ లో జరిగిన శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం (DSIR) 41వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఈ మూడు సంవత్సరాల నిబంధన తొలగింపు వల్ల డీప్-టెక్ స్టార్టప్‌లు స్వతంత్రంగా పూర్తిగా స్థిరపడకముందే వేగంగా విస్తరించేందుకు ఇది కీలక ప్రోత్సాహకంగా ఉంటుందని అన్నారు. ఈ సంస్కరణ దేశంలోని, సృజనాత్మక పరిశోధకులు ఆవిష్కర్తలపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని, అలాగే లక్ష్యాలకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని, అందులో అణు రంగం  అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ సంస్థలకు తెరవడం కూడా ఉన్నాయని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**SHUKLA MP-I**
**05.01.2026**

**CHOUHAN - RICE PRODUCTION**

India has become the world's largest producer of rice, surpassing China. This was stated by Union Agriculture Minister Shivraj Singh Chouhan in New Delhi yesterday. He said, India's rice production has reached 150.18 million tonnes, compared to China's 145.28 million tonnes. Mr Chouhan said, India is now supplying rice in overseas markets.

The minister unveiled 184 improved varieties of 25 field crops developed by Indian Council of Agricultural Research at an event held in the national capital. The 184 released varieties include 122 cereals, 6 pulses, 13 oilseeds, 11 fodder crops, 6 sugarcane, 24 cotton, and one each of jute and tobacco.

Addressing the event, Mr Chouhan said the country has achieved great success in the development of high-yielding seeds. Agriculture Minister also directed officials to ensure that these new varieties reach farmers quickly. Elaborating on 184 advanced varieties, the minister said that farmers will be benefited as they will help in achieving higher yields and better quality of produce. He emphasised the need to ensure that high-quality seeds reach every farmer's field. The minister also asked farm scientists to focus on increasing the production of pulses and oilseeds to make India self-sufficient.

Mr Chouhan said that the country has entered a new era of agricultural revolution on the strength of the development of high-yielding and climate-resilient seeds. The Union minister said that this achievement is the result of the collective efforts of the ICAR's All India Coordinated Projects on crops, state and central agricultural universities, and private seed companies.

**PTI/CB/0550**

**SHUKLA MP-I 05.01.2026**

**JAISHANKAR - LUXEMBOURG**

External Affairs Minister Dr. S Jaishankar embarked on an official visit

to France and Luxembourg last night. During his week long visit, Dr Jaishankar will meet the French leadership in Paris and hold talks with his counterpart Jean Noel Barrot. They will discuss the progress made under the India-France Strategic Partnership and matters of global importance. External Affairs Ministry said in a statement that Dr Jaishankar will also address the 31st edition of the French Ambassadors' Conference as the Guest of Honour.

In the second leg of his visit, External Affairs Minister will visit Luxembourg, where he will hold discussions with the Luxembourg's Deputy Prime Minister and Minister for Foreign Affairs Xavier Bettel and with the senior leadership of the country. He will also interact with the members of the Indian community in Luxembourg.

**CB/Suparna/0355**

**SANT DP-I 04-01-2026**
**REV. EVE JITENDRA-RDI**

**The government has removed the condition of three-year existence for deep-tech startups to avail recognition under DSIR's Industrial Research and Development Promotion Program.** Addressing the 41st Foundation Day event of the Department of Scientific and Industrial Research (DSIR) in New Delhi, **Science and Technology Minister,** Dr Jitendra Singh said **that the removal of the three-year condition is a significant incentive to help deep-tech startups scale faster, even before they are fully on their own. He said, the reform reflects the Government's trust in country's innovators and its confidence in their sustainability and intent.**

**Dr Singh added,** the government has taken several path-breaking decisions under Prime Minister Modi's leadership, including the opening up of the nuclear sector and space sector to private players. He said that to gear up for these new domains, the government would accelerate their initiative.

**BYTE- (NSD WHATSAPP GROUP)**
**JITENDRA SINGH**

Mr Singh highlighted that India is not only realising the Prime Minister's vision of Aatmanirbhar Bharat but is also emerging as a country that other nations are increasingly relying on. The Minister also unveiled key initiatives to strengthen India's Research and Development and innovation ecosystem, including the rollout of Guidelines for Recognition of

In-House Research and Development, Centres of Deep Tech Startups, the launch of the PRISM Network Platform TOCIC Innovator Pulse, and Creative India 2025 under the PRISM scheme.

**AKSHIT/2042**

**SANT:: LAXMI EP-I 04-01-2026**

**NEW TN- HM AMIT SHAH VISIT**

Senior BJP leader and Union Home Minister Amit Shah today asked party workers to ensure massive victory in poll-bound Tamilnadu and West Bengal. He asserted that the NDA alliance has been on a winning spree in the Assembly elections all over the country and it can be rest assured that the feat would be repeated in Tamilnadu and West Bengal. Addressing a public meeting at Pudukottai this evening, he said that the ruling dispensation is all about dynastic rule and is synonymous with corruption and should be disowned by the people of the State. The BJP leader said that it was time for the formation of NDA Government with the AIADMK alliance to rule the State of Tamilnadu. He said that the Narendra Modi led Government has been steadily increasing the allocation for the State and gave comparative statistics of the development projects in the State for the past ten years. He said that from 2004 to 2014, the UPA government had allocated One lakh 53 thousand rupees worth projects where as after 2014, the Modi Government had allocated 11 lakh Crore rupees worth projects. Mr.Shah said that Prime Minister Narendra Modi gave special attention to Tamilnadu and the ancient Tamil language and culture by bringing Sengol to the Parliament and also for nominating C.P. Radhakrishnan for the Vice President post. He also listed out the tainted ministers in the DMK regime including ministers who have been accused of money laundering, cash for job scam, sand mining, coal mining among others. He alleged that the DMK had violated the Constitutional rights of the Hindus in not permitting religious rallies in the State. The party leaders in charge of Tamilnadu election namely Union Ministers Piyush Goyal and Arjun Ram Meghwal attended the meeting.

**<>Joy/Chennai/MAIL/1941 HRS.**

**SHUKLA MP-I 05.01.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange warning for dense to very dense fog over Delhi, Chandigarh, East Uttar Pradesh, Haryana, Madhya Pradesh, Odisha and Punjab till tomorrow. The Met department has forecast dense fog over parts of Gangetic West Bengal, North-East India, Sub-Himalayan West Bengal and Jharkhand during the next two days. Similar conditions are likely to prevail over Himachal Pradesh and Uttarakhand till the 9th of this month. The weather agency has also predicted cold wave conditions over Delhi, Punjab, Haryana, Chandigarh, Jharkhand and Rajasthan during the next three days. IMD has forecast cold day conditions over Bihar and Uttarakhand for today.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 266 as of 7 AM today.

**ISHANI/0709**

**SHUKLA** **MP-I**
**05.01.2026**

**JHARKHAND-SCHOOLS**

In Jharkhand, schools in Ranchi and Jamshedpur will remain closed till tomorrow in view of the prevailing cold wave conditions. The decision to suspend classes from kindergarten to class 12 was taken following a special bulletin issued by India Meteorological Department (IMD), which warned of severe cold and cold wave conditions in several parts of the state. Ranchi has been placed under a 'yellow' alert until further orders. However, if any school has examinations scheduled during this period, they have been given the discretion to conduct it. Classes for students of class 10 and class 12 may be held at the discretion of the respective school authorities. Tomorrow, government schools will reopen for teachers, who are required to attend schools, mark attendance on the eVV system and carry out non-academic work.

**CB/SJA/PTI/0350**